హైదరాబాద్ వార్త

పేదలకు చేయూత అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి - ప్రభుత్వవిప్ గాంధీ

లబ్ధిదారులకు చెక్కు పంపిణీ చేస్తున్న ప్రభుత్వవిప్ గాంధీ

కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 4, ప్రభాతవార్త : బడుగు బలహీన వర్గాల ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి చేయూత నిస్తోందని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు. మంగళవారం వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని రిక్షాపుల్లర్స్ కాలనీకి చెందిన వెంకటేష్‌కి వైద్య చికిత్స నిమిత్తం ఆసుపత్రి బిల్లుల పరిహారార్థం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా మంజూరైన నలభై రెండు వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కును లబ్దిదారు ప్రభుత్వవిప్ గాంధీ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు ఒక వరమని పేర్కొన్నారు. ప్రజా క్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని పునరుద్గాటించారు. ముఖ్యమంత్రి సహాయనిధి నిరంతర సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని పేర్కొన్నారు. అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు, అభాగ్యులకు అండగా ఉంటూ సీఎం సహాయినిధి ఆర్థిక భరోసా నిపస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త విష్ణు బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రేమ్ కుమార్, తెరాస నాయకులు కాశినాథ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మెట్రో రైలు ప్రయాణికులకు శుభవార్త..!

- ఈ నెంబర్‌కు మెసేజ్ పంపితే చాలు
- వాట్సాప్‌కే మెట్రో టికెట్

హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త : మెట్రో టికెట్లను ఇక నుంచి వాట్సప్ మాధ్యమం ద్వారా కొనుగోలు చేసి జర్నీ చేయొచ్చు. దేశంలోనే తొలిసారిగా పూర్తిస్థాయిలో డిజిటల్ చెల్లింపుల విధానాన్ని అమలు చేసేందుకు ప్రముఖ సామాజిక మాధ్యమం వాట్సప్ ద్వారా ఈ-టికెట్ కొనుగోలు చేసే విధానానికి ఎల్‌అండ్‌టి మెట్రో హైదరాబాద్ సంస్థ శ్రీకారం చుట్టింది.ఇందుకోసం దేశంలోని ప్రముఖ ఫిన్‌టెక్ ప్లాట్‌ఫాం బిల్ ఈజీ, సింగపూర్‌కు చెందిన షెల్ ఇన్ఫోగ్లోబల్ ఎస్‌సీ సంస్థల సహకారం, భాగస్వామ్యం తీసుకుంది. దీంతో ప్రయాణికులు తమ వాట్సప్ నంబర్ ద్వారా మెట్రో టికెట్ కొనుగోలు చేసే అవకాశం దక్కింది. ఈ-టికెట్‌ను మెట్రో స్టేషన్‌లోకి ప్రవేశించే ముందు ఆటోమేటిక్ ఫెయిర్ కలెక్షన్ గేటు వద్ద చూపి లోనికి ప్రవేశించవచ్చు.ఈ సందర్భంగా ఎల్‌అండ్‌టీ మెట్రో ఎండి కేవీబిరెడ్డి మాట్లాడుతూ డిజిటలైజేషన్ దిశగా నగర మెట్రో అడుగులు వేస్తుందన్నారు. డిజిటల్ ఇండియా మిషన్‌కు పూర్తిగా సహకరిస్తుందని తెలిపారు. కాలుష్య రహిత ప్రయాణం, డిజిటల్ సాంకేతికతకు మెట్రో పట్టం కడుతోందన్నారు. బిల్‌ఈజీ సంస్థ ఎండి ఆకాశ్ దిలీప్ పాటిల్ మాట్లాడుతూ ఎల్‌అండ్‌టి మెట్రోతో భాగస్వామిగా చేరడం పట్ల హర్షం ప్రకటించారు.

ఫెయిర్ కలెక్షన్ గేటు వద్ద మొబైల్‌ఫోన్ ద్వారా స్కాన్ చేస్తున్న ఎండి కేవీబిరెడ్డి

ఈ-టికెట్ కొనుగోలు చేయండిలా :

- ముందుగా వినియోగదారులు మెట్రోరైల్ నంబరు 8341146468 వాట్సప్ నంబరుకు హాయ్ అనే సందేశాన్ని పంపించాలి.
- మీ నంబరుకు ఓటీపీతో పాటు ఈ-టికెట్ బుకింగ్‌కు సంబంధించి యూఆర్ఎల్ లింక్ వస్తుంది. 5నిమిషాల వ్యవధి లభిస్తుంది.
- లింక్‌ను క్లిక్ చేస్తే ఈ-టికెట్ గేట్‌వే వెబ్‌పేజ్ తెరుచుకుంటుంది.
- ఆ తర్వాత మీరు ప్రయాణించే మార్గాన్ని ఎంటర్‌చేసి గూగుల్‌పే, ఫోన్‌పే, పేటీఎం, రూపే డెమిట్ కార్డ్‌ల ద్వారా టిక్కెట్ కొనుగోలు చేయవచ్చు. దీంతో మీ వాట్సప్‌కు ఈ-టికెట్ యూఆర్ఎల్ లింక్ వస్తుంది. ఈ లింక్‌ను క్లిక్ చేస్తే క్యూఆర్ ఈ-టికెట్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.
- ఈ క్యూఆర్ ఈ-టికెట్‌ను స్టేషన్‌లోకి ప్రవేశించే ముందు ఏఎఫ్‌సీ గేటు వద్ద స్కాన్ చేయాల్సి ఉంటుంది. వాట్సప్ టికెట్ ఒకరోజు మాత్రమే చెల్లుబాటులో ఉంటుంది.

నగరం దసరాకు సిద్ధం..
నేడు విజయ దశమి

- శమీపూజకు ఏర్పాట్లు పూర్తి
- అంబర్‌పేట మున్సిపల్ మైదానంలో రావణాసుర దహనం
- కన్నుల పండువగా సాగిన దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

బేగంపేట, అక్టోబరు 4, ప్రభాతవార్త : జంటనగరాలలో అమ్మవారి ఆలయాలు దసరా వేడుకలకు ముస్తాబయ్యాయి. సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయినీ మహాకాళీ ఆలయం, జూబ్లీహిల్స్ పెద్దమ్మ ఆలయం, బల్కంపేట ఎల్లమ్మ ఆలయం, బేగంపేట శ్రీ కట్టమైసమ్మ మహాలక్ష్మి ఆలయం, లాల్ బజార్ మహాకాళీ ఆలయాలతో పాటు వివిధ అమ్మ వార్ల ఆలయాలలో గడచిన తొమ్మిది రోజులుగా దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. నేడు విజయ దశమి సందర్భంగా అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. అమ్మ వారి ఆలయాల వద్ద రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరణ చేసిన అమ్మ వారి చిత్రాపటాలను ఏర్పాటు చేసారు. వివిధ రకాలైన పూలతో ఆలయాలను అందంగా అలంకరించారు. అంతరాలయాలతో పాటు ఆలయాన్ని మొత్తం పూలు, వివిధ రకాలైన విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించడంతో విజయ దశమి శోభను సంతరించుకున్నాయి. మరో వైపు శ్రమీ పూజకు ఏర్పాట్లు పూర్తి చేసారు. అంబర్‌పేట మున్సిపల్ మైదానంతో పాటు జంట నగరాలలోని వివిధ ప్రాంతాల్లో రావణాసుర దహనానికి ఏర్పాట్లు చేసారు. నవరాత్రుల్లో ఒక్కో ప్రాంతానికి ఒక్కో ప్రత్యేకత ఉంటుంది. తెలంగాణాలో మాత్రం ఒక వైపు అమ్మ వారి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలతో పాటు బతుకమ్మ సంబురాలను జరుపుకుంటారు. పదో రోజున విజయ దశమి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. దసరా పండుగ రోజున నగరంలో ప్రముఖ అమ్మవారి దేవాలయాల్లో ఆయా అమ్మ వార్ల రూపాలలో తీర్చిదిద్దిన అమ్మవార్లను భక్తులు దర్శించుకుంటారు. హిందూ పంచాంగం ప్రకారం ప్రతి సంవత్సరం దేవీ శరన్నవరాత్రులు అశ్వని మాసంలోని శుక్ల పక్షంలో ప్రారంభమవుతాయి. ఈ ఏడాది శారద నవరాత్రులు సెప్టెంబరు 26వ తేదీన అంటే సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. నవరాత్రుల వేళ సర్వార్థ సిద్ధి యోగం, అమృత సిద్ధి యోగంతో తొమ్మిది రోజుల ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. ఈ రెండు శుభ యోగాల సమయంలో అమ్మ వారికి పూజలు చేస్తే ఎలాంటి కష్టాల నుండైనా విముక్తి లభిస్తుందని, భక్తుల ప్రగాఢ విశ్వాసం. అంతే కాదు వారు చేసుకునే పనుల్లో ప్రత్యేక ఫలితాలు లభిస్తాయనేది వారి నమ్మకం. ఈ సమయంలో అమ్మ వారిని భక్తి శ్రద్ధలతో ఆరాధించిన వారి ఇళ్లలో ఎల్లప్పుడూ సంతోషం, సంపద నిండి ఉంటాయని, వారికి ఆహారానికి ఎలాంటి కొరత ఉండదనేది చాలా మంది విశ్వాసం. అనంతరం అక్టోబరు 5 విజయదశమి (దసరా) వేడుకలతో ముగుస్తాయి. ఈ నవరాత్రుల సమయంలో అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ సమయంలో దుర్గామాత మానవాళి సంక్షేమానికి కృషి చేస్తుందని భక్తుల నమ్మకం. సెప్టెంబరు 29న గురువారం, అక్టోబరు 1, 3 తేదీల్లో రవి యోగం ఉంది. ఈ యోగం సూర్యునికి సంబంధించినదిగా పరిగణించబడుతుంది. ఈ పవిత్రమైన యోగం సమయంలో అమ్మ వారిని పూజించడం వల్ల ప్రతి ఒక్కరి జీవితా లలో ఏర్పడిన చీకటి అంతా తొలగిపోయి వెలుగు ప్రకాశిస్తుందనేది భక్తుల నమ్మకం. ఈ సమయంలో అమ్మ వారి రూపాలైన కూష్మాండ దేవి, కాత్యాయని, మహాగౌరిల ను పూజిస్తే శుభ ఫలితాలు పొందుతారన్నది భక్తుల ప్రగాఢ విశ్వాసం. నవరాత్రుల వేళ అమ్మ వారిని తొమ్మిది రూపాల్లో ప్రత్యేకంగా అలంకరించి పూజిస్తారు. సికిం ద్రాబాద్ శ్రీ ఉజ్జయినీ మహాకాళీ ఆలయంలో 26న బాలత్రిపుర సుందరీదేవి అలంకారం, 27న గాయత్రీదేవి, 28న రాజరాజేశ్వరీదేవి 29న అన్నపూర్ణదేవి, 30న గజలక్ష్మిదేవి, అక్టోబరు 1న భవానీదేవి, 2న సరస్వతీదేవి, 3న దుర్గాదేవి అలంకారం, 4న మహిషాసుర మర్ధిని దేవి, 5న శ్రీమహాకాళీ దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా ప్రతి రోజు చండిహోమము, మహార్నవమి చండీహోమము, పూర్ణాహుతి హోమము, ప్రతి నిత్యం శ్రీలలితా సహస్రనామా ర్చన, మహాప్రసాద వినియోగం గావించారు. అలాగే నగరంలోని జూబ్లీ హిల్స్ శ్రీపెద్దమ్మ తల్లి ఆలయం, బల్కంపేట శ్రీఎల్లమ్మ ఆలయం, లాల్‌బజార్ మహాకాళీ అమ్మ వారి ఆలయం, ఇలా నగరంలోని ప్రతి అమ్మ వారి ఆలయంలో దసరా శరన్న వరాత్రుల ఉత్సవాలను అత్యంత వైభవంగా ఆయా ఆలయాల్లో నిర్వహించారు. వివిధరూపాలలో దర్శనం ఇచ్చిన అమ్మ వారిని దర్శించుకు నేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాలకు పోటెత్తారు. వైదిక సంప్రదాయం ప్రకారం దేవీ త్రిమూర్తుల శక్తిగా చెప్పబడింది. మహాకాళీ, మహాలక్ష్మి, మహా సరస్వతీదేవి గా కొలువుదీరి ఉంటుంది. మహాకాళిని శత్రు నిర్మూలనకు, మహాలక్ష్మిని ఐశ్వర్య సౌభాగ్య సంపదలకు, సరస్వతిని విద్యా విజ్ఞానానికి భక్తులు విశ్వసిస్తారు. తెలంగాణా రాష్ట్రంలో నవరాత్రుల వేళ బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలిరోజు ఎంగిలిపూల బతుకమ్మ, రెండవ రోజున అటుకుల బతుకమ్మ, మూడోరోజున ముద్దపప్పు బతుకమ్మ, నాలుగో రోజున నానబియ్యం బతుక మ్మ, ఐదో రోజున అట్ల బతుకమ్మ, ఆరోరోజున అలిగిన బతుకమ్మ, ఏడోరోజున వేపకాయల బతు కమ్మ, ఎనిమిదో రోజున వెన్నముద్దల బతుకమ్మ, తొమ్మిదో రోజున సద్దుల బతుకమ్మతో నవరాత్రి వేడుకలను ముగిస్తారు. ఆ తరువాత దసరా సంబురాలను ఘనంగా జరుపుకుంటారు.

పట్నం విడిచి..పల్లెబాట

- దసరాకు ఊరుబాట పట్టిన నగరవాసులు
- బస్టాండ్‌లు, రైల్వేస్టేషన్లలో ప్రయాణికుల రద్దీ
- ఉప్పల్, ఎల్బీనగర్ ప్రాంతాల్లో రోడ్లపై ట్రాఫిక్ జామ్

హైదరాబాద్, అక్టోబర్ 4, ప్రభాతవార్త : దసరా పండుగ నేపథ్యంలో నగరవాసులు సొంత తూళ్లకు తరలివెళ్ళారు. దీంతో గతరెండు రోజులుగా బస్టాండులు, రైల్వేస్టేషన్‌లు కిక్కిరిసిపోయాయి. దీంతో నగరంలోని మహాత్మాగాంధీ, జూబ్లీబస్ స్టేషన్‌లలో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉంది. అలాగే ఎల్‌బి నగర్, ఉప్పల్ ప్రాంతాల్లో ప్రయాణికులు రోడ్లవెంట నిలబడటంతో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ముఖ్యంగా తెలంగాణ జిల్లాలకు వెళ్లే వారు ఎక్కువగా బస్సులపైనే ఆధారపడి ప్రయాణం చేయాల్సి వస్తుంది. పండుగ రద్దీ దృష్టిలో ఉంచుకుని ఆర్టీసి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసింది. ముఖ్యంగా ఎల్‌బినగర్ నుంచి విశాకపట్నం, విజయవాడ, గుంటూరు...దిల్‌షుఖ్‌నగర్ నుంచి నల్గొండ, మిర్యాలగూడ ,కోదాడ, సూర్యాపేట , ఎంజిబిఎస్ నుంచి మహబూబ్‌నగర్, వికారాబాద్, తాండూరు, భంద్రాలం.. ఉప్పల్ క్రాస్‌రోడ్‌నుంచి వరంగల్, హనుమకొండ, జనగామ, యాదగిరి గుట్ట ...జెబిఎస్ నుంచి కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్...సిబిఎస్ నుంచి అనంతపురం ,చిత్తూరు, కడప, కర్నూలు, ఒంగోలు, తదితర ప్రాంతాలకు బస్సులు నడిచాయి.

సిటీలో రద్దీ తక్కువే : ప్రజారవాణా వ్యవస్థ సరిగా లేకపోవడంతో సొంతవాహనాల వినియోగం ఎక్కువగా ఉంటుంది. దసరా పండగకు రెండురోజుల ముందు నుంచే అనేకమంది ఊర్లకు వెళ్ళిపోయారు. అయితే ఇటీవల కురుస్తున్న వర్షాలకు రోడ్లన్నీ గుంతలు తేలి పోవడంతో కంకర, ఇసుక మట్టి పెద్దఎత్తున లేచాయి. తక్కువ సంఖ్యలో వాహనాలు నగరంలో తరిగినా రోడ్లపై దుమ్ము, ధూళి లేవడంతో జనం తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

తెలంగాణ పాలన దేశానికే ఆదర్శం
- మంత్రి మల్లారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబరు 4, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర పాలన దేశానికే ఆదర్శంగా నిలిచిందని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన పేర్కొంటూ తెలంగాణ ప్రజలకు దసరాపండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వం అనతికాలంలోనే అభివృద్ధి సాధించి తెలంగాణ రాష్ట్ర పాలన దేశానికి ఆదర్శంగ నిలిచిందన్నారు. విజయానికి సాంకేతికమైన దసరా నాడు అన్ని కార్యాలలో విజయం సాధించాలని మనస్సు పూర్తిగ కోరుకుంటున్నట్లు మల్లారెడ్డి వివరించారు.

దసరా నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో కేంద్రమంత్రి జి కిషన్‌రెడ్డి ఆయన సతీమణి కావ్యతో కలిసి జూబ్లిహిల్స్ పెద్దమ్మ తల్లిని దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

రోప్ విధానంతో సత్ఫలితాలు

హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త : నగరంలో ట్రాఫిక్ పోలీసులు ప్రవేశపెట్టిన ఆపరేషన్ 'రోడ్ అబ్‌స్ట్రక్టివ్ పార్కింగ్ అండ్ ఎంక్రోచ్‌మెంట్ (రోప్) విధానం సత్ఫలితాలనిస్తోంది. ట్రాఫిక్ కూడళ్ల వద్ద రెడ్‌లైట్ వెలిగినప్పుడు పాదచారులు అటూ, ఇటూ దాటేందుకు తెల్లగీతల (స్టాప్‌లైన్)ను లెక్కచేయకుండా దూసుకెళ్లేవారిపై ట్రాఫిక్ పోలీసులు కఠినంగా వ్యవహరిస్తున్నట్లు తెలియడంతో చాలా మంది వాహనదారులు అప్రమత్తమయ్యారు. జరిమానాలు చెల్లించడం కంటే నిబంధనలు పాటించడం మేలని అంతా స్టాప్‌లైన్ ముందే ఆగిపోతున్నారు. నగరంలోని కొన్ని కూడళ్లత వద్ద కనిపించిన దృశ్యాలివి.

విజయానికి ప్రతీకగా విజయదశమి
- మేడ్చల్ జిల్లా కలెక్టర్ హరీశ్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబరు 4, ప్రభాతవార్త : దసరా పండుగ విజయానికి ప్రతీకగ నిలిచిందని ఎల్లపుడు మంచికే విజయం వర్తిస్తుందనటానికి విజయదశమి పండుగ నిదర్శనమని మేడ్చల్ జిల్లా కలెక్టర్ హరీశ్ పేర్కొన్నారు. జిల్లా ప్రజలకు కలెక్టర్ దసరాపండుగ శుభాకంక్షలు తెలియజేశారు. మంగళవారం ఆయన పేర్కొంటూ బుధవారం విజయదశమి (దసరాపం డుగ) పురస్కరించుకుని జిల్లా ప్రజలకు, అధికారులకు, ప్రజాప్రతినిధులు, నాయకులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగ కలెక్టర్ హరీశ్ మాట్లాడుతూ దసరా పండుగ రోజున రావణాసురున్ని అంతమొందించి శ్రీరాముడు ఘన విజయం సాధించారని, పాండవులు మంచి కోసం వనవాసం చేసిన తరువాత జమ్మిచెట్టుపై దాచి ఉంచిన ధనస్సు వంటి అస్త్రాలను తీసుకెళ్లి కౌరవులతో యుద్ధం చేసి విజయం సాధించారని దీంతోనే విజయదశమి పండుగ జరుపుకుంటారని అన్నారు. ప్రతి ఒక్కరు మంచి మార్గంలో పయనించినట్లైతే విజయం వారిని తప్పకుండా వరిస్తుందని కలెక్టర్ హరీశ్ సూచించారు.

బంజారాహిల్స్‌లోని స్టార్ హోటల్‌లో భారీ చోరీ

హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త : బంజారాహిల్స్‌లోని ఓస్టార్ హోటల్‌లో భారీ చోరి జరిగింది. లక్షల విలువ చేసే బంగారు నగలు చోరీకి గురైనట్లు తెలుస్తోంది. సెప్లెంబర్ 22న బంజరాహిల్స్‌లోని పార్క్ హయత్‌లో ముంబైకెచెందిన అహ్మద్ బేగ్ అనే వ్యక్తి బసచేశాడు. పార్కు హయత్‌లో విఐపి మూమెంట్ కారణంగా సెప్టెంబర్ 24న సోమాజిగూడలోని పార్కు హోటల్‌లో అహ్మద్‌బేగ్ మారిపోయారు. అయితే ఆభరణాలు కనిపించడం లేదని ..పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో సెప్టెంబరు 25న ఫిర్యాదు చేశాడు. 10.36గ్రాముల డైమండ్ బ్రాస్‌లెట్, 35డైమండ్స్, 3.61గ్రాములు డైమండ్ రింగ్ ..అందులో 89 డైమండ్స్, 5.18 గ్రాముల మంగళసూత్రం, గోల్డ్ చైన్,చెవి దిద్దులు చోరీగురయ్యాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. కాగా పంజాగుట్ట క్రైం పార్టీ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. వాస్తవానికి పార్క్‌హయత్ హోటల్లో ఆభరణాలు చోరీకి గురయ్యాయా? లేక సోమాజిగూడలోని పార్కు హోటల్‌లో నగర చోరీ గురయ్యాయా ?అనేది తెలియ రావడం లేదు. పంజాగుట్ట క్రైం పోలీసులు వివిధ కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.

ప్రముఖ సినీగాయకుడు పార్థసారథికి ఎస్పీబాలు పురస్కారం

రవీంద్రభారతి, అక్టోబరు 4, ప్రభాతవార్త : ప్రముఖ సినీనేపథ్య గాయకుడు నేమాని పార్థసారథికి పద్మవిభూషణ్ డా. శ్రీపతి పండితారాధ్యుల బాలసుబ్రహ్మణ్యం ద్వితీయ వర్ధంతి సందర్భంగా కిన్నెర-బాలు పురస్కారం బహూకరించనున్నట్లు నిర్వాహకులు శ్రీడెవలపర్స్ ఎండి భోగరాజుమూర్తి విలేకరులకు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు అధ్యక్షుడు డా. కె.వి.రమణాచారి సభాధ్యక్షతన ఈ నెల 7వ తేదీ శుక్రవారం సాయంత్రం 5గంటల నుండి రవీంద్రభారతి ప్రధాన మందిరంలో జరిగే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేయనున్న తెలంగాణ రాష్ట్ర శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, విశిష్ట అతిథులు మాధవపెద్ది సురేష్, ఎస్.పి. శైలజ, కామరాజు నరేంద్రకుమార్, గౌరవ అతిథులుగా డా. జి.సూర్యప్రకాష్, భోగరాజుమూర్తి తదితరులతో కలిసి నేమాని పార్థసారథిని ఘనంగా సత్కరించి కిన్నెర-బాలు పురస్కారం ప్రదానం చేయనున్నట్లు వివరించారు. సభకుముందు, సభానంతరం ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం వివిధ గాయనీ గాయకులతో కలిసి ఆలపించిన ఆణిముత్యాల్లాంటి సినీగీతాలను ప్రముఖ గాయనీ గాయకులు ఎస్.పి.శైలజ, ఎన్.పార్థసారథిలు బాలు సినీసంగీత విభావరిలో పాడి వినిపించనున్నట్లు ఈ కార్యక్రమానికి అధికసంఖ్యలో సినీసంగీతప్రియులు, ఔత్సాహిక ప్రేక్షకులు విచ్చేసి కార్యక్రమాన్ని ఆస్వాదించి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ప్రజలు ఎల్లప్పుడు సుఖ సంతోషాలతో జీవించాలి

కంటోన్మెంట్, అక్టోబర్ 4, ప్రభాతవార్త : ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా జీవించాలని బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ ముప్పిడి గోపాల్ తెలిపారు. కంటోన్మెంట్, శివాజీ నగర్‌లో ప్రసిద్ధిగాంచిన శ్రీ వేంకటేశ్వర పెరుమాల్ దేవాలయంలో కొనసాగుతున్న బ్రహ్మోత్సవ వేడుకల్లో భాగంగా మంగళవారం ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఆలయ చైర్మన్ వై.నర్సారెడ్డి, ఈఓ సత్యమూర్తి, ధర్మకర్తలు నరేశ్, తేజ్‌పాల్, విజయ్ యాదవ్, నిత్యానంద్, రాయ్ వెంకట్, నర్సింగ్ రావ్ తదితరులు పాల్గొన్నారు. ఈ ససందర్భంగా ముప్పిడిగోపాల్‌కు శాలువకప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

పూజలో పాల్గొన్న ముప్పిడి గోపాల్

కేసీఆర్ జాతీయ పార్టీకి అన్ని వర్గాల వారు మద్దతివ్వాలి

కంటోన్మెంట్, అక్టోబర్ 4, ప్రభాతవార్త : ముఖ్య మంత్రి కేసిఆర్ జాతీయ పార్టీని ఏర్పాటు చేయడం అభినందనీయమని, అందుకు అన్నివర్గాల ప్రజలు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నాయని ఎమ్మెల్సీ రాజేశ్వర్ తెలిపారు. మంగళవారం సికింద్రాబాద్ వైఎంసీఏ హాల్‌లో నిర్వహించిన వార్షిక ప్రాంతీయ కౌన్సిల్ మావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమం లో వైఎంసీఏ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు జయకర్ డేనియల్, రీజినల్ చైర్మన్ రెనాల్డ్ విలియమ్స్, ప్రోగ్రామ్ కార్యదర్శి లెనార్డ్ మైరిన, నామినేటెడ్ ఎమ్మెల్యే స్టీవెన్‌సన్, ప్రతినిధులు డాక్టర్ సంపత్, కెన్నెత్ తదితరులు

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్సీరాజేశ్వర్ రావ్

కేసీఆర్ పథకాలు దేశంలోనే ఆదర్శం : ఎమ్మెల్యే సాయన్న

కంటోన్మెంట్, అక్టోబర్ 4, ప్రభాతవార్త : తెలంగాణలో ముఖ్య మంత్రి కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలిచాయని కంటోన్మెంట్ ఎమ్మెల్యే జి.సాయన్న తెలిపారు. మారేడ్‌పల్లి మల్టీపర్‌పస్ ఫంక్షన్ హాల్‌లో మారేడ్‌పల్లి మండల పరిధిలోని 422 మంది లబ్ధిదారులకు ముంజూరైన ఆసరా పింఛన్ కార్డులను ఎమ్మెల్యే సాయన్న, మారేడ్‌పల్లి తహశీల్దార్ కె. మాధవిరెడ్డి, మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక, కంటోన్మెంట్ మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్, మాజీ కో-అప్షన్ సభ్యుడు నర్సింహ్మ ముదిరాజ్, మాజీ బోర్డు సభ్యుడు నళిని కిరణ్, పి.శ్యామ్ కుమార్, పాండు యాదవ్, టిఆర్ఎస్ నాయకులు పనస సంతోష్, నివేదిత, తేజ్‌పాల్, నర్సింహ్మ యాదవ్, భాస్కర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ కార్డులను అందజేస్తున్న ఎమ్మెల్యే సాయన్న

సిఎం కెసిఆర్ పెట్టబోయే కొత్తపార్టీకి సంపూర్ణ మద్దతు - తెలంగాణ రాష్ట్ర మత్స్యకార సమన్వయ కమిటీ

హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త : సిఎం కెసిఆర్ పెట్టబోయే కొత్తపార్టీకి సంపూర్ణ మద్దతునిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర మత్స్యకార సమన్వయ కమిటీ తెలిపింది. ఈమేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కమిటీ సభ్యులు డాక్టర్ గుండ్లపల్లి శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ దేశంలో ఏ ప్రభుత్వం కూడా మత్స్యకారుల సంక్షేమానికి పాటుపడుతున్న దాఖలాలు లేవని, వెయ్యికోట్ల బడ్జెట్‌తో 90శాతం సబ్సిడీతో పథకాలు వర్తింపజేస్తూ, దళారులకు చోటు ఇవ్వకుండా ఇచిత చేప పిల్లలు, రోయ్యలు పంపిణీ చేయడం గొప్ప విషయమన్నారు. మత్స్య సొసైటీలకు రూ.10లక్షలు అందిస్తూ, కమ్యూనిటీ భవనాలను నిర్మించారని అన్నారు. కేంద్రప్రభుత్వం ప్రధాన మంత్రి మత్స్య సంపదన యోజన పథకం అన్ని కులాలకు వర్తింపజేస్తున్నారని, దీంతో మత్స్యకారులు హక్కులను కాలరాస్తున్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం అందుకు భిన్నమని, నేరుగా మత్స్య కారులకు మాత్రమే ప్రత్యేకంగా పథకాలను అమలు చేస్తున్నారన్నారు. సిఎం కెసిఆర్ పెట్టే నూతన పార్టీలో బిసికలు మంత్రిత్వశాఖ, జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంపు, బిసి కులగణన ఎజెండా పెట్టాలన్నారు. ఈసమావేశంలో కమిటీ సభ్యులు బల్ల సత్తయ్య ముదిరాజ్, బి.శ్రీనివాస్, అల్లుడు జగన్, సతీష్, రంజిత్, కనకయ్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గుండ్లపల్లి శ్రీనివాస్ ముదిరాజ్

ఐపిసి జాతీయ గౌరవ అధ్యక్షుడు మారెప్ప నియామకం

సైఫాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి మంత్రి వర్గంలో మంత్రిగా పనిచేసిన కర్నూల్ జిల్లాకు చెందిన మాజీ మంత్రి మారెప్ప ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ (ఐపిసి) జాతీయ గౌరవ అధ్యక్షుడిగా నియమితులైనారు. ఈ మేరకు మంగళవారం లిబర్టి వద్దగల ఐపిసి జాతీయ కార్యాలయంలో ఆయనకు పార్టీ జాతీయ అధ్యక్షుడు శ్రీధర్ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయనకు నియామక పత్రాన్ని కూడా అందజేశారు. ఈ సందర్భంగా మారెప్ప మాట్లాడుతూ ఐపిసి పంచ సూత్రాలకు ఆకర్షితుడినై తాను పార్టీలో చేరడం జరిగిందన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలో ఈ పంచ సూత్రాలపై విస్తృతంగా ప్రచారం చేసి పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తానని చెప్పారు. త్వరలో తెలుగు రాష్ట్రాలలో ప్రజా దర్శన్ యాత్ర చేపడతానని తెలిపారు. శ్రీధర్ మాట్లాడుతూ మారెప్పతో ఐపిసి మరింతగా బలోపేతం అవుతుందన్న అశాభావాన్ని వ్యక్తం చేశారు.

గుండెపోటుతో హెచ్‌విఎసి టెక్నిషియిన్ మృతి

కెపిహెచ్‌బికాలనీ, అక్టోబర్ 4, ప్రభాతవార్త : హెచ్ విఏసీ టెక్నీషియన్ విధులు నిర్వహిస్తు గుండెపోటుతో మృతి చెందిన సంఘటన కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డ్ మంజీరా మాల్‌లో చోటు చేసు కుంది. గత రాత్రి రాజు అనే వ్యక్తి యధావిధిగా విధులకు వెళ్ళిన రాజు రాత్రి 11:45 గంటల సమయంలో గుండెపోటుతో మృతి చెందినట్లు డాక్టర్ నిర్ధారించారు. బిజెపి నేత గజ్జల యోగానంద్‌కు చెందిన మంజీరా మాల్‌లో రాజు విధులు నిర్వహిస్తున్నాడు. మృతుని కుటుంబ సభ్యులు పరిహారం కోసం అడగగా ఇది బిజేపి యోగానంద్ కార్యాలయం అంటూ, తమకు సంబంధం లేదంటూ యాజమాన్యం బెదిరించిందని ఆరోపించారు. దీంతో న్యాయం చేయాలంటూ శవంతో బంధువులు ఆందోళన చేపట్టారు. పూర్తి సమాచారం ఇంకా తెలియాల్సి ఉంది.

ఆధ్యాత్మిక సేవ వ్యక్తులను ఉన్నతస్థానంలో నిలుపుతుంది - హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త : ఆధ్యాత్మిక సేవ వ్యక్తులను ఉన్నతస్థానంలో నిలుపుతుందని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. ముషీరాబాద్ వద్ద గల శృంగేరీ జ్ఞానసరస్వతి దేవాలయంలోని అమ్మవారి మండపానికి వెండి తాపడం చేయించిన వెంకట రఘును అభినందించారు. ఈసందర్భంగా దత్తాత్రేయ మాట్లాడుతూ వెంకట రఘు తన సంపాదనలో ఆధ్యాత్మిక సేవ, సామాజిక కార్యక్రమాలకు అందించడం అభినందనీయమన్నారు. కళా జనార్ధన మూర్తి ధర్మాధికారిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత దేవాలయం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని దాతలు సైతం సహకరిస్తున్నారన్నారు. జంట నగరాల్లో జ్ఞాన సరస్వతి దేవాలయం మరింత ప్రాముఖ్యత పొందుతుందని ఆకాంక్షించారు. ధర్మాధికారి కళా జనార్ధన్ మూర్తి, బండారు దత్తాత్రేయలకు కలిసి దాత వెంకట రఘుదంపతులను సన్మానించారు.

దాతలను సన్మానిస్తున్న దత్తాత్రేయ, కళా జనార్ధన్ మూర్తి

అర్ధరాత్రి వరకు బతుకమ్మ వేడుకలు

ఖైరతాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త : రాజధాని నగరం నడిబొడ్డున ఉన్న సాగరతీరం, ఖైరతాబాద్, తదితర ప్రాంతాలలోని మహిళలు అర్ధరాత్రి దాటినా బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. ఐమాక్స్ థియేటర్ పక్కన స్థలంలో ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆధ్వర్యంలో జరిగాయి. డిజె పాటలు, దాండియా వంటివి ఎంతో ఉత్సాహంగా ఆడారు. విజేతలైన పలువురి మహిళలకు బహుమతులు అందచేశారు. అదేవిధంగా నెక్లెస్ రోడ్డు ఇందిరా గాంధీ విగ్రహం సమీపంలోని రోటరీ చౌరస్తా వద్ద ఖైరతాబాద్ కార్పొరేటర్ పి.విజయారెడ్డి తన తండ్రి పి.జనార్ధన్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బస్తీల, కాలనీలనుండి తరలివచ్చిన బతుకమ్మల మహిళలు ఎంతో ఆనందంగా ఆటలతో అందరిని మైమరిపించారు. విజేతలుగా నిలిచిన వారందరికి విజయారెడ్డి స్వయంగా మహిళలకు చీరెలు, వెండికుంకుమ భరిణిలు అందచేశారు. వేడుకల్లో పలువురు పాల్గొని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

దసరా వేడుకలకు ప్రాంగణాలు సిద్ధం

ఖైరతాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త : ఖైరతాబాద్‌లోని హనుమాన్ వ్యాయామశాల ప్రాంగణం, చింతల్ బస్తీ రాంలీలా మైదానం గ్రౌండ్ ప్రాంతంలో దసరా వేడుకలు నిర్వహించడం జరుగుతుందని నిర్వాహ బృందం పేర్కొంది. దసరా ఉత్సవాలు ఆనవాయితీగా ఓల్డ్ సిఐబి క్వాట్టర్స్ ప్రాంతంలో జరగనుందని కొందరు అక్కడి అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఈ ఉత్సవంలో ఆయా ప్రాంతాలలో ఎమ్మెల్యే దానం నాగేందర్, ఎమ్మెల్సీ ఎం.ఎస్.ప్రభాకర్, కార్పొరేటర్ పి.విజయారెడ్డి ప్రభృతులు పాల్గొనన్నారు. ప్రజలందరికి వారంతా వేదికల ద్వారా దసరా శుభాకాంక్షలు తెలపడంతో పాటు రావణ దాహనకాండ కార్యక్రమాల్లో పాల్గొననున్నారని వారు సూచిస్తున్నారు.

6నుంచి 9వరకు జాతీయ స్థాయి పుస్తక ప్రదర్శన

హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త : పుస్తకప్రియులకోసం అక్టోబర్ 6నుంచి 9వరకు జాతీయ స్థాయి బుక్‌ఫెయిర్ నిర్వహిస్తునట్లు నిర్వాహకులు హర్‌ప్రీత్ సింగ్ తెలిపారు. ఈమేరకు బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ నగరంలోని లక్డీకపూల్ రెడ్‌హిల్స్ మారుతీగార్డెన్‌లో ఈ ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. దీనికి ముఖ్యఅతిథిగా ప్రముఖనవలా రచయిత దురోజయ్ దత్తా హాజరవుతారని తెలిపారు. ఈబుక్‌ఫెయిర్‌లో లక్షలా ది పుస్తకాలు సాహిత్యం, మతం, విద్యతోపాటు ,హిందీ, ఇంగ్లీష్ సంస్కృతంతోపాటు ఇతర భాషల్లో వివిధ సబ్జెక్టులకు సంబంధించిన పుస్తకాలు ప్రదర్శించబడతాయని పేర్కొన్నారు.

బండ్లగూడ, జాగిర్‌గేటెడ్ కమ్యూనటీ గిరిధార్ ఎక్స్‌స్టిటివ్ పార్క్ అపార్ట్‌మెంట్ వాసులు నవరాత్రుల సందర్భంగా దుర్గామాత వేషధారణలో మహిళలు

లిక్కర్‌మార్ట్ వద్ద తాగుబోతుల వీరంగం

నిజాంపేట్, అక్టోబర్ 4 ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లిలో పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న ఆధ్య లిక్కర్ మార్ట్ వద్ద మంగళవారం తాగుబోతులు దెబ్బలాడుకుంటూ పెద్ద హంగామ సృష్టించారు. లిక్కర్ మార్ట్‌కు అతి సమీపంలో పోలీస్ స్టేషన్ ఉన్నా తాగుబోతులు లెక్కచేయకుండా గొడవకు దిగారు. ఈ లిక్కర్ మార్ట్ వద్ద తరచూ గొడవలు జరుగుతుండడంతో పాదాచారులు, వాహనదారులతో పాటు తాము కూడా ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. అంతేకాకుండా ఇలా తరుచూ గొడవలు జరుగుతున్నా పోలీసులు పట్టించుకోవడంలేదని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా పోలీసులు స్పందించి లిక్కర్ మార్ట్ వద్ద గొడవలు జరగుకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

దసరా సందర్భంగా ప్రధాని కఠినమైన ఉపవాస దీక్ష చేస్తున్నారు

సైఫాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త : దసరా శరన్నవరాత్ర మహోత్సవాలను పురస్కరించుకుని మంగవారం బషీర్‌బాగ్‌లోని శ్రీకనకదుర్గ నాగలక్ష్మి దేవాలయంలో అమ్మవారికి కేంద్ర పర్యాటక శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి దంపతులు ఘనంగా ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఆయనకు పూజారులు కలశంతో స్వాగతం పలకగా వేద పండితులు వేద మంత్రాలతో ఆశీర్వచనలు చేశారు ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న హిందువులు దసరా శరన్నరాత్ర మహోత్సవాలను ఘనంగా వైభవంగా భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారని బుధవారం నాడు ప్రజలు దసరా పండుగను మరింత ఘనంగా జరుపుకోవాలని కోరారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ లోక కళ్యాణం కోసం దేవినవరాత్ర మహోత్సవాలలో అమ్మవారి ఆశీస్సుల కోసం కఠినమైన ఉపవాసాలు ఉంటూ దీక్ష చేస్తున్నారని చెప్పారు. నవరాత్రుల్లో భక్తితో అమ్మవారిని పూజిస్తే వారి కష్టాలు దూరమవుతాయన్నారు. ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చింతల రామచంద్రారెడ్డి, ఎన్.గౌతంరావు, కార్పోరేటర్ గడ్డం మహాలక్ష్మీరామన్‌గౌడ్, కేశబోయిన శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న జి.కిషన్‌రెడ్డి

హైదరాబాద్ జిల్లా టీబి నియంత్రణ కన్వీనర్‌గా డా. బి.విజయభాస్కర్‌గౌడ్

నాంపల్లి, అక్టోబరు 4, ప్రభాతవార్త : ప్రధానమంత్రి క్షయరోగ రహిత భారతదేశ ప్రచార కార్యక్రమ అమలులో భాగంగా తెలంగాణ రాష్ట్ర క్షయరోగ నివారణ కార్యాలయ డాక్టర్లు హైదరాబాద్ జిల్లా ఇండియన్ రెడ్‌క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో క్షయరోగులకు అందజే యవలసిన పోషకాహారానికి సంబంధించిన వివరాలను తెలియజేసే కార్యక్రమ నిర్వాహకుడు, ప్రముఖ కీళ్లవైద్య నిపుణుడు డా. బి.విజయభాస్కర్‌గౌడ్‌ను జిల్లా కన్వీనర్‌గా నియమించినట్లు హైదరాబాద్ రెడ్‌క్రాస్ సంస్థ ఛైర్మన్ మామిడి భీంరెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించిన నియామకపత్రాన్ని డా. బి.విజయభాస్కర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో డా. ప్రసిద్ధ్, ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ ఇల్యాజ్, వి.శ్రీనివాస్, డా. శ్రీదేవి, డా. ఎర్రంపూర్ణశాంతి, సుదర్శన్‌రెడ్డి, రాధాకృష్ణ, రియాజ్ అహ్మద్, ధర్మతేజ, కృష్ణయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నియామకపత్రాన్ని అందజేస్తున్న భీంరెడ్డి, శ్రీదేవి

శ్రీమహాలక్ష్మి నల్లపోచమ్మ ఆలయంలో నార్త్‌జోన్ డీసీపీ పూజలు

బేగంపేట, అక్టోబరు 4, ప్రభాతవార్త : దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నార్త్‌జోన్ డీసీపీ చందనా దీప్తి బేగంపేట మయూరి మార్గ్‌లోని శ్రీమహాలక్ష్మి నల్లపోచమ్మ అమ్మవారి ఆలయంలో అమ్మ వారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఫౌండర్ ఛైర్మన్ గౌరపల్లి లక్ష్మణ్, వైస్‌ఛైర్మన్ గౌరవల్లి రమేష్‌లు డీసీపీ చందనా దీప్తిని సత్కరించి ప్రసాదాలను అందజేసారు. డీసీపీ ఆలయానికి వచ్చిన సమయంలో కొందరు మహిళలు ఆమెతో ఫోటోలు తీసుకోగా, చిన్నారులు డీసీపీ ఆటోగ్రాఫ్ తీసుకున్నారు. ఈ సందర్భంగా డీసీపీ చందనా దీప్తి మాట్లాడుతూ దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో అమ్మ వారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న భాస్కర్ ముల్లకల, జోసఫ్

6న హరిహరకళాభవన్‌లో 'క్రైస్తవ నాయకుల మహాసభ'

హైదరాబాద్, అక్టోబర్ 4 ,ప్రభాతవార్త : తెలంగాణ క్రైస్తవ నాయకుల మహాసభను ఈనెల 6న సికింద్రాబాద్‌లోని హరిహర కళాభవన్‌లో నిర్వహిస్తున్నట్లు నిర్వాహణ కమిటీ ప్రతినిధులు భాస్కర్ ముల్లకల, శాపల జోసఫ్, బిషప్ ధన్‌రాజ్‌లు తెలిపారు. ఈమేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈమాసభల్లో సువార్త సేవా పరిచయ విస్తరణ, చర్చి నిర్మాణాలు, ప్రభుత్వ సంక్షేమపథకాలు, పాస్టర్లకు జీతాలు, మతస్వేచ్ఛ హక్కులు, రాజ్యాంగ నామినేటెడ్ పదవులు, రాజ్యాధికార హక్కులు తదితర అంశాలపై చర్చిస్తున్నట్లు తెలిపారు.

ఘనంగా భవానిమాత ఆలయ ఆవరణలో బతుకమ్మ పండుగ

బొంరాస్‌పేట్, అక్టోబర్ 4, ప్రభాతవార్త : బొంరాస్‌పేట్ మండలం బోట్లోనితాండ గ్రామపంచాయతీలో భవానిమాత దేవాలయం అవరణలో బతుకమ్మ పండుగను మంగళవారం నాడు మహిళాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవం బతుకమ్మ పండుగ, బతుకమ్మ పండుగకు ప్రపంచఖ్యాతి లభించడం చాలా సంతోషకరం అన్నారు. తెలంగాణ రాష్ట్ర సంస్కృతికి బతుకమ్మ పండుగ ప్రతిబింబం అని ప్రకృతిలో లభించే వివిధ రకలైన పూలను సేకరించి బతుకమ్మగా పేర్చి మధ్యలో పసుపుతో తయారుచేసిన గౌరమ్మ ప్రతిమను ప్రతిష్టించి పండుగ చేసుకునే పూలనే పూజించే గొప్ప పండుగ బతుకమ్మ పండుగ అన్నారు. సిఎం కేసిఆర్ మహిళాలకు బతుకమ్మ పండుగ కానుకగా చీరాలను అందించి బతుకమ్మ పండుగను రాష్ట్ర పండుగగా అధికారికంగా నిర్వహిస్తున్నరని అన్నారు. మహిళాలు, చిన్నారులు ఆటపాటలతో సమీపచెరువులో వదలడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయం పూజారి రవినాయక్, మాజీ ఎంపిటీసి మోతీబాయి, టీఆర్ఎస్ పార్టీ నాయకులు నేహ్రూనాయక్, దేశ్యానాయక్, లాల్య, హన్మంతు, కిషన్, సంతోష్, బాలు, రమేష్, రాజు, మహిళాలు, చిన్నారులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న నవరాత్రి ఉత్సవాలు

పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు

మహిషాసుర మర్ధినిగా జమ్మిచెట్టు దుర్గామాత

అమ్మవారిని దర్శించుకుంటున్న కిషన్‌రెడ్డి దంపతులు

అమ్మవారికి హారతి ఇస్తున్న ఎమ్మెల్యే కెపి వివేకానంద్

కంటోన్మెంట్, అక్టోబర్ 4, ప్రభాతవార్త : దసరా నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా మంగళవారం కంటోన్మెంట్ నియోజకవర్గంలోని మహేంద్రహిల్స్, బోయిన్‌పల్లి, మారేడ్‌పల్లి, మట్‌పోర్ట్, లాల్ బజార్ పరిసర ప్రాంతాల్లో ప్రతిష్టించిన దుర్గామాత పూజల్లో శ్రీగణేష్ పౌండేషన్ చైర్మన్, టిఆర్ఎస్ నాయకుడు ఎన్. శ్రీగణేష్ పాల్గొని ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలయ నిర్వాహకులు శ్రీ గణేష్‌ను ఘనంగా సత్కరించారు.

పూజల్లో పాల్గొన్న వకులాభరణం కృష్ణమోహన్‌రావు

యూసుఫ్‌గూడ : దుర్గామాత అమ్మవారి ఆశిస్సులతో ప్రజలంతా సుఖశాంతులతో దీవించాలని ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పోరేటర్ సబీహా గౌసుద్దీన్ నియోజకవర్గం మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎమ్‌డి గౌసుద్దీన్, శివరాజు గౌడ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

వెంగళ్‌రావునగర్‌లో : వెంగళ్‌రావునగర్‌లో శరన్నవరాత్రుల మహోత్సవాల్లో భాగంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని పూజించారు. మంగళవారం శ్రీ మహిషాసురమర్ధిని అలంకరణతో భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు. ఈ పూజా కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ డాక్టర్ వకులాభరణం కృష్ణమోహన్‌రావు పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి సత్యనారాయణ, చైర్మన్ నాలం సుజాత, ధర్మకర్తల మండలి దిలీప్‌కుమార్ దీక్షితులు, మధుకర్, ప్రసాద్‌శర్మ, చంద్రశేఖర్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

జీటీఎస్ కాలనీలో : జీటీఎస్ కాలనీ శ్రీ వీరాంజనేయ భవాని శంకర అయ్యప్పస్వామి సాయిబాబా దేవస్థాన దేవాదాయ ధర్మాదాయశాఖ శ్రీ భవానిదేవి దసరాశరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఆలయ కార్యానిర్వాహణాధికారి జయరామయ్య, చైర్మన్ చిన్నరమేష్, కమిటటీ సభ్యులు సీహెచ్ శ్రీనివాస్, కృష్ణమూర్తి, నరసింహారావు, లక్ష్మీ, వెంకటేశ్వర్లు, దేవేందర్‌శర్మ పాల్గొన్నారు.

బోరబండ స్వరాజ్‌నగర్ : బోరబండ స్వరాజ్‌నగర్‌లో హరిహర క్షేత్రంలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ మహిషాసుర మర్దినీ దేవి అలంకరణలో భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు.

బేగంబజార్ : దేవిశరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని అఫ్జల్‌గంజ్ ఆశోక్‌బజార్ లోని చారిత్రాత్మకమైన ఎల్లమ్మ దేవాలయంలో తెలంగాణ భజరంగ్‌సేనా సోషల్ మీడియా అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త పూజలు చేశారు.

పూజలో పాల్గొన్న శ్రీగణేష్ తదితరులు

అఫ్జల్‌గంజ్ : దేవి శరన్నవరాత్రి ఉత్సవాల ను పురస్కరించుకుని అశోక్‌బజార్ మహాంకాళి ఆలయం వద్ద జరిగిన మాతా జాగరణలో పూజలోగడ్డం గంగాధర్ ఫౌండేషన్ చైర్మన్‌గడ్డం శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్ని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. నిర్వాహకులు ముత్యాల గోవింద్‌రాజు అమ్మవారి మెమెంటోను అందచేశారు.

చాంద్రాయణగుట్ట : దేవి శరన్నవరాత్రి ఉత్సవాల ను పురస్కరించుకొని తొమ్మిదవరోజు ఉప్పుగూడ లలితాబాగ్ రా

దేశ రాజకీయాలలోకి ముఖ్యమంత్రి కేసీఆర్ రావాల్సిన అవసరం ఉంది

సికింద్రాబాద్, అక్టోబర్ 4, ప్రభాతవార్త : దేశ రాజకీయాలలోకి ముఖ్యమంత్రి కేసీఆర్ రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని టీఆర్ఎస్ పద్మారావు నగర్ ఇన్‌చార్జి గుర్రం పవన్‌కుమార్ గౌడ్ అన్నారు. మంగళవారం సనత్‌నగర్ ని యోజకవర్గంలోని పద్మారావునగర్‌లో జరిగిన టీఆర్ఎస్ పార్టీ ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 5వ తేదీన దసరా పండుగ రోజున ముఖ్యమంత్రి కేసీఆర్ జాతీయ పార్టీని ప్రకటించనున్న నేపద్యంలో నియోజకవర్గం పరిధిలోని అన్ని డివిజన్‌లలో సంబరాలు జరపాలని తెలిపారు. ఈ మేరకు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ నియోజకవర్గం నేతలు, కార్యాకర్తలకు పిలుపునిచ్చారని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇటీవల గాంధీఆస్పత్రి వద్దగల మహాత్మాగాంధీ విగ్రహం వద్ద పెద్దయెత్తున సంబరాలు నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ప్రస్తుతం దేశ రాజకీయాలలో సరైన నాయకత్వం లేదని, కేసీఆర్ నాయకత్వంలో వచ్చే జాతీయ పార్టీతోనే దేశానికి దశ, దిశ ఏర్పడుతుందని వివరించారు. ఈనెల 5న మధ్యాహ్నం 1గంట 19 నిమిషాలకు ముఖ్యమంత్రి కేసీఆర్ జాతీయ పార్టీని ప్రకటించగానే బాణసంచా కాల్చి సంబరాలు జరుపనున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్ ఏసూరి సావిత్రి, రాజు, శ్రీకాంత్‌రెడ్డి, మహేష్, మహేందర్, నాగలక్ష్మీ, కౌసల్య, అమృతలు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న నేతలు

సాఫ్ట్‌బాల్ జాతీయ పోటీలకు ప్రవళిక ఎంపిక

గుజరాత్ గాంధీనగర్‌లో అక్టోబర్ 7నుంచి 12 వరకు పోటీలు

సికింద్రాబాద్, అక్టోబర్ 4, ప్రభాతవార్త : సీతాఫల్‌మండి మేడిబావికి చెందిన చేపూర్వ ప్రవళిక గుజరాత్‌లోని గాంధీనగర్‌లో జరుగనున్న 36వ జాతీయ క్రీడాపోటీలకు ఎంపికైంది. హైద్రాబాద్ జిల్లా నుంచి తెలంగాణ రాష్ట్ర టీమ్‌కు సాఫ్టబాల్ విభాగంలో ఆడనుంది. అక్టోబర్ 7నుంచి 12 వరకు జరిగే సాఫ్టబాల్ పోటీల్లో పాల్గొననుంది. ఇప్పటి వరకు 12 జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంది. ప్రవల్లిక పంజాబ్, జలంధర్‌లోని లవ్లీ ప్రొఫశ్రీషనల్ యూనివర్సిటీలో డిగ్రీ రెండో సంవత్సరం చదువుతోంది. 2017లో అమేరికాలోని నాసాను సందర్శించేందుకు ప్రవళికకు అవకాశం లభించింది. దాంతో ట్రస్ట్ మిల్డింగ్ ప్రాజెక్ట్ చేసినందుకు నాసా అమేకు గోల్డ్‌మెడల్ అందించింది. ఇదిలా ఉండగా 2019లో ఇండోనేషియాలోని జకార్తలో జరిగిన ఏసియన్ ఫసిఫిక్ లిటిల్ లీగ్ సాఫ్టబాల్ చాంపియన్‌షిప్ పోటీల్లో ఆడింది. అప్పట్లో రెండోస్థానంలో నిలిచిన ప్రవళికకు స్పోర్ట్స్ అథారిటి ఆఫ్ తెలంగాణ 2019లో పోటీల్లో పాల్గొన్నందుకు గాను రూ. 3లక్షలు మంజూరు చేసింది. ఇందుకు సంబందించిన పత్రాలు డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ చేతుల మీదుగా ప్రవల్లిక అందుకుంది. కార్యాక్రమంలో నవీన్‌గౌడ్ పాల్గొన్నారు.



డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ చేతులమీదుగా పత్రాలు అందుకుంటున్న ప్రవళిక

స్వచ్ఛసర్వేక్షన్ అవార్డుపై మంత్రి కేటీఆర్ అభినందన

-రూ.2 కోట్లు ప్రోత్సాహక నిధులు

ఘట్‌కేసర్, అక్టోబర్ 4, ప్రభాతవార్త : ఘట్‌కేసర్ మున్సిపాలిటీకి రెండోసారి కేంద్ర ప్రభుత్వ స్వచ్ఛసర్వేక్షణ్ అవార్డు రావడం పట్ల రాష్ట్ర ఐటీ, పురపాలకశాఖ మంత్రి కెటి.రామారావు చైర్‌పర్సన్ పావనియాదవ్, కమీషనర్ వసంతలను అభినందించారు. హైదరాబాద్‌లో మంగళవారం రాష్ట్ర మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో స్వచ్ఛసర్వేక్షన్ అవార్డులు పొందిన పురపాలికల చైర్‌పర్సన్లు, కమీషనర్‌లను సన్మానించి అభినందించారు. ఈసందర్భంగా మున్సిపాలిటీకి ప్రోత్సాహక నిధుల కింద పారిశుద్య నిర్వహణకు రూ.2 కోట్లు మంజూరు చేస్తున్నట్లు మంత్రి కేటీఆర్ ప్రకటించారు. మంత్రి మల్లారెడ్డి సహకారంతో పట్టణంలో చేపట్టిన పరిశుభ్రత పనులు, పారిశుద్య కార్మికుల కృషి ఫలితంగా మున్సిపాలిటీకి స్వచ్ఛత అవార్డు లభించిందని చైర్‌పర్సన్ పేర్కొన్నారు. ఈసందర్భంగా మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా సత్కారం పొంది ప్రశంసాపత్రం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి అర్వింద్‌కుమార్, సీడీఎంఏ సత్యనారాయణ, మున్సిపల్ వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, స్వచ్ఛసర్వేక్షణ్ ఇంచార్జ్ యోగేశ్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సాగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాలు

ఆమనగల్లు, అక్టోబర్ 4, ప్రభాతవార్త : ఆమనగల్లు పట్టణంలోని శ్రీకన్యకపరమేశ్వరి ఆలయంలో జరుగుతున్న దసర శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కన్నులపండువగా సాగుతున్నాయి. దసర పండగ పురష్కరించుకుని ప్రతి ఏడాదిలాగే ఈఏడాది ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ఆలయ అధ్యక్షుడు వీరబొమ్మ రాంమోహన్‌గుప్త అధ్యక్షతన ఉత్సవాలు వైభవంగా సాగుతుండగా, అమ్మవారు వివిధ రూపాలలో భక్తులకు దర్శనం ఇస్తున్నారు. కాగా ఉత్సవాల 9వరోజు అమ్మవారు శ్రీమహిషాసురమర్ధిని రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. శ్రీమహిషాసురమర్ధిని దేవతకు నిర్వహకులు ప్రత్యేక పూజలు నిరహ్వాహించారు. హోమం, అభిషేకం, నిత్యపూజలు చేశారు. మంగళవారం జరిగిన హోమంలో పాపిశెట్టి అరవింద్‌దంపతులు,విజయ్‌గుప్త దంపతులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు వీరబొమ్మ రాంమోహన్‌గుప్త, ఆలయ ఫౌండర్ ట్రస్టి బికుమాండ్ల యాదయ్యగుప్త, ప్రధానకార్యదర్శి బికుమాండ్ల నర్సింహ్మాగుప్త, డాక్టర్ బికుమాండ్ల శ్రీనివాస్, కండె పాండురంగయ్య, మెండెం చంద్రశేఖర్, జూలూరి గోపాల్‌గుప్త, విష్ణు, కొట్ర మల్లేశ్, సామల కృష్ణయ్య, రాజలింగం, అర్థం లక్ష్మయ్య, రాగిద్ది లక్ష్మినారాయణ, విజయ్, శ్యాంసుందర్, బికుమాండ్ల అనుధీప్, ఆనంద్, సురేష్, దొంతుపెంటయ్య, ఓంకారం, నర్సింహ్మా తదితరులు ఉన్నారు.

దుర్గా భవాని దేవినవరాత్రి ఉత్సవాలు అట్టహాసంగా ముగిసాయి

ఆమనగల్లు : దసర నవరాత్రి ఉత్సవాలు పురష్కరించుకుని ఏర్పాటు చేసిన దుర్గా భవాని దేవినవరాత్రి ఉత్సవాలు మంగళవారం అట్టహాసంగా ముగిసాయి. చివరిరోజు అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. పట్టణంలోని సాయినగర్ కాలనీలో భారీ ఏర్పాట్లతో అమ్మవారిని ప్రతిష్టించి దేవినవరాత్రి ఉత్సవాలు నిర్వహించారు. నవరాత్రులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. మామిడిశెట్టి ప్రవీణ్ అధ్యక్షతన ఉత్సవ కమిటీ దుర్గాభవాని దేవినవరాత్రి ఉత్సవాలు వైభవోపేతంగా కొనసాగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని ప్రత్యేకంగా దర్శించుకున్నారు. కాగా చివరిరోజు ఉదయం అమ్మవారి భక్తుడు నాగిళ్ళ వెంకటేశ్ దప్పువాయిద్యాలు, భక్తుల కోలాహలం మధ్య భారీ బోనంతో పలు వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. ప్రముఖ జానగాయకుడు జంగిరెడ్డి నేతృత్వంలో జానపద కచేరి నిర్వహించారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. తొమ్మిదిరోజుల పాటు నిత్యపూజలు అందుకున్న అమ్మవారిని దసర పండగ రోజు భక్తుల సమక్షంలో భారీ ఊరేగింపు నిర్వహించి నిమజ్జనం చేయనున్నట్లు నిర్వహకులు తెలిపారు. కార్యక్రమంలో హిందూ శ్రీశైలం, మన్న మురళీధర్, గుండ్రాతి కుమార్‌గౌడ్, ముక్కెరి మధు, పాతకోట శివ, అనిల్, నిఖిల్, సాంబ తదితరులు ఉన్నారు.

రహదారిపై బారులు తీరి నిలిచిపోయిన వాహనాలు

- క్రిక్కరిసిపోయిన ఆమనగల్లు

ఆమనగల్లు, అక్టోబర్ 4, ప్రభాతవార్త : ఆమనగల్లు మండల కేంద్రం మంగళవారం జనంతో క్రిక్కరిసిపోయింది. దసర పండగకు ఒక్కరోజు వ్యవధి ఉండడంతో వచ్చిపోయే వారితో ప్రధాన రహదారులు రద్దిగా దర్శనం ఇచ్చాయి. హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారి, మాడ్గుల-షాద్‌నగర్ రోడ్లు వాహనాల రాకపోకలతో బిజిబిజిగా కనిపించాయి. కొనుగోలుదారులకు పార్కింగ్ సమస్య ఏర్పడింది.రోడ్లపై వాహనాలు నిలపడంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. ట్రాఫిక్ సమస్యతో రోడ్లపై వాహనాలు బారులు తీరి నిలిచిపోయి ప్రయాణికులు అవస్థలు పడ్డారు. జనంతో రోడ్లు క్రిక్కరిసిపోవడంతో అటు వాహనాలు, ఇటు బాటసారులు ఇబ్బందులు పడ్డారు. ఎక్కడ చూసిన జనంతో రోడ్లు కిటకిటలాడాయి. కొనుగోలుదారులతో దుకాణాలు రద్దిగా దర్శనం ఇచ్చాయి. రాజీవ్ చౌరస్తాలో ప్రయాణం నరకయాతనను తలపించింది. పోలీస్ సిబ్బంది కొంత శ్రమించవలసి వచ్చింది.

లబ్ధిదారులకు నూతన ఆసరా ఫెన్షన్ల పంపిణీ

తూంకుంట మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు

శామీర్‌పేట, అక్టోబరు 4, ప్రభాతవార్త : కొత్తగా మంజూరైన ఆసరా ఫించన్ల లబ్దిదారులకు తూంకుంట మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు పింఛన్లను పంపిణీ చేశారు. మంగళవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని సింగాయిపల్లి 8వ వార్డులో కొత్తగ మంజూరు పొందిన ఆసరా ఫించన్‌దారులకు ఫించన్లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగ ఆసరా ఫించన్లు మంజూరు చేసి లబ్దిదారులకు అందజేయటం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు కౌన్సిలర్ కె.సురేశ్, టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి కె.రాజు, నాయకులు నర్సింగ్‌రావు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

పూల ధరలకు రెక్కలు

- కనకాంబరాలు కేజీకి రూ. 1 వేయి 200
- రైతుల వద్ద తక్కువ ధరకు కొని ఆమాంతం పెంచి అమ్ముతున్న వ్యాపారులు
- కొనలేని పరిస్థితిలో కొనుగోలుదారులు
- ట్రాఫిక్‌మయంగా మార్కెట్

మెహిదీపట్నం, అక్టోబర్ 4, ప్రభాతవార్త : మార్కెట్‌లో పూల ధరలు చుక్కలు చూపించాయి. ఏ పూలను కొందామన్నా ధరలు భగ్గుమన్నాయి. నాలుగైదు కేజీలు కొందామనుకున్న కొనుగోలుదారులకు ఒకటి, రెండు కేజీలతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. రైతుల వద్ద నుంచి తక్కువ ధరలకే కొనుగోలు చేసిన వ్యాపారులు కొనుగోలుదారులకు మాత్రం ఆమాంతం పెంచి అమ్మారు. దేవిశరన్నవరాత్రి ఉత్సవాలను పుర స్కరించుకొని మంగళవారం గుడిమల్కాపూర్ పి. ఇంద్రారెడ్డి పూల మార్కెట్‌లో పూల ధరలకు రెక్కలు వచ్చాయి. మామూలు సమయంలో ఏమాత్రం రేటు పలకని బంతి, చామంతి, గులాబీ, టైగర్ రూబీ, కనకాంబరాలు, మల్లెపూల ధరలు దేవిశరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని నాలుగింతలు పెరిగాయి.

తెలంగాణ ఇతర రాష్ట్రాల నుంచి పూలు : గుడిమల్కాపూర్ పి.ఇంద్రారెడ్డి పూల మార్కెట్ వ్యాపారులు, కొనుగోలుదారులతో కిటకిటలాడింది. అడుగుతీసి అడుగువేయలేని పరిస్థితి నెలకొనడంతో కొనుగోలు దారులు అనేక అవస్థలు పడ్డారు. మార్కెట్‌నిండా వాహనాలు నిండిపోవడంతో మార్కెట్‌తో పాటు గుడిమల్కాపూర్ మార్కెట్ రహదారి ట్రాఫిక్‌మయంగా మారింది. మార్కెట్‌లోని పార్కింగ్ స్థలంతో పాటు వ్యాపార సముదాయల వద్ద క్రయవిక్రయాలతో కొనుగోలు దారులు ఇబ్బందులు పడ్డారు.

పూల ధరలు : కనకాంబరాలు కేజీ రూ. 1200, మల్లెపూలు రూ.750, చామంతి రూ.400, టైగర్‌రూబీ రూ.300, గులాబీ రూ.300, బంతి రూ.100గా ఉన్నాయి.

ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, డిప్యూటీ స్పీకర్‌పద్మారావు గౌడ్ తదితరులు

కంటోన్మెంట్, అక్టోబర్ 4, ప్రభాతవార్త : అడ్డగుట్ట డివిజన్ తుకారాంగేట్‌లోని శ్రీ పహాడి హన్‌మాన్ దేవాలయంలో మంగళవారం రాత్రి జరిగిన సద్దుల బతుకమ్మ వేడుకలకు కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి, అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ టి.పద్మారావు గౌడ్, అడ్డగుట్ట డివిజన్ కార్పొరేటర్ లింగాని ప్రసన్న శ్రీనివాస్‌లు పాల్గొన్నారు. సద్దుల బతుకమ్మ వేడుకల్లో నిర్వహించిన ఆటపాటల పోటీల్లో పాల్గొన్న విజేతలకు డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ 50 వేల నగదు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ ఆదం విజయ్‌కుమార్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు నక్క మధు, లింగాని శ్రీనివాస్, బిజెపి సీనియర్ నాయకులు మేకల సారంగపాని, కన్నాభిరామ్, రాజు గౌడ్, ఆర్.నందులు పాల్గొన్నారు.

సంజీవరెడ్డి నగర్ : సనత్‌నగర్ హనుమాన్ దేవాస్థనం ఆవరణలో భక్తులు వేలాదిగా తరలివచ్చి బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సనత్‌నగర్ డివిజన్ కార్పోరేటర్ కొలను లక్ష్మీబాల్‌రెడ్డి విచ్చేసి బతుకమ్మ ఉత్సవాలలో పాల్గొన్నారు. బతుకమ్మలను అందంగా అలంకరించుకుని తెచ్చిన మహిళలకు ఆలయ ఈవో శ్రీనివాసరాజు, కార్పోరేటర్ లక్ష్మీబాల్‌రెడ్డిలు బతుకమ్మలను అందంగా పేర్చిన మహిళలకు మొదటి బహుమతి పావని, రెండవ బహుమతి మంజుల యాదవ్, మూడో బహుమతి రుక్మిణిలకు పట్టు చీరలను బుహమతులుగా బహూకరించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ లక్ష్మీబాల్‌రెడ్డి మాట్లాడుతూ సద్దుల బతుకమ్మ అంటేనే ఆడపడుచులు ఆనందోత్సాహాలతో ఆడి, పాడే బతుకమ్మ పండుగ అని అన్నారు. ఈ సందర్భంగా ఆడపడుచులందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ కొలను బాల్‌రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు పరశురాం, రవీంద్రాచార్యులు, కొండపాక సుదర్శన్, రిపుంజయుశర్మ, గోపాల్ జోషి, పురుషోత్తం, మహిళ నాయకురాలు నాగేంద్రమ్మ, పద్మ, రుక్మిణిరెడ్డి పాల్గొన్నారు.

బతుకమ్మతో కార్పొరేటర్ లక్ష్మీబాల్‌రెడ్డి

బేగంబజార్ : తెలంగాణ బతుకమ్మ ఉత్సవాలను పురస్కరించుకుని విఠలేశ్వర మందిరం వద్ద అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బేగంబజార్ కార్పొరేటర్ గొంటిశంకర్‌యాదవ్, గొల్కొండ జిల్లా బిజెపి అధ్యక్షులు వి.పాండుయాదవ్‌లు ప్రారంభించారు. విఠలేశ్వర ఆలయం వద్ద ఏర్పాటు చేసిన నీళ్ల ఫౌంటేన్ వద్ద ఏర్పాటు చేసిన బతుకమ్మఘాట్ వద్ద మహిళలు బతుకమ్మ పాటలు పడి ఆటలు ఆడారు. గౌలిగూడ, ఉస్మాన్‌షాహి, అశోక్‌బజార్, బేగంబజార్ తదితర ప్రాంతాలకు చెందిన మహిళలు బతుకమ్మలను ఊరేగింపుగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో బాలభక్త సమాజ్ విఠలేశ్వర ఆలయం అధ్యక్షులు వి.కిషన్‌యాదవ్, ఉపాధ్యక్షులు రాజుమహారాజ్, బిజెపి నాయకులు కట్ట రమేష్‌ముదిరాజ్, సుధీర్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అఫ్జల్‌గంజ్ ఇన్‌స్పెక్టర్ రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తును ఏర్పాటు చేశారు.

విఠలేశ్వర ఆలయంలోపూజలు చేసిన అదనపు డిసిపి

బౌద్ధనగర్‌లో బతుమకమ్మ ఆడుతున్న మహిళలు

సికింద్రాబాద్ : దళిత సంఘర్షణ సమితి రాష్ట్ర నాయకుడు నిరుడు కృష్ణ ఆధ్వర్యంలో బౌద్ధనగర్ డివిజన్‌లో బహుజన బతుకమ్మ సంబరాలు జరిగాయి. వీధుల్లో మహిళలు గ్రూపులుగా ఏర్పడి మతుకమ్మ సంబరాలు జరిపారు. ఈ కార్యాక్రమంలో పవిత్ర, మంజరి, నిహారిక, అనిత, సంధ్య, వర్ష, నర్సమ్మ, విజయ, దీపిక, బాలమణి, అరుణలు పాల్గొన్నారు.

కెపిహెచ్‌బి కాలనీ : శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో ఉన్న ఆల్విన్‌కాలనీ డివిజన్ తులసివనంలో సద్దుల బతుకమ్మ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మ గంగమ్మ ఒడికి చేరడం, సద్దుల బతుకమ్మ వేడుకలలో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని ఆనందోత్సాహాల మద్య బతుకమ్మ వేడుకలు జరుపుకున్నారు. రంగు రంగుల పూలను పేర్చి ఉయ్యాల పాటలతో మహిళలు ఆడిపాడారు. ఆల్విన్‌కాలనీ డివిజన్ తులసివనం బతుకమ్మలతో మహిళలు ఆటపాటలతో బతుకమ్మ సంబరాలు మిన్నంటాయి. ముఖ్య అతిథిగా పాల్గొన్న గజ్జల యోగానంద్ మాట్లాడుతూ బతుకమ్మ చిన్న పిల్లల నుండి మహిళల వరకు సంతోషంగా ఆడుకుంటారని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా తెలంగాణ ప్రజలు బతుకమ్మ సంబరాల్లో పాల్గొని తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచానికి చాటి చెబుతున్నారని తెలిపారు. దేశ విదేశాల్లో బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సినీనటి జీవిత రాజశేఖర్, విజిత్‌వర్మ, కాంచనమ్మ, స్రవంతి, పెద్దు ఎత్తున మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వేడుకల్లో పాల్గొన్న జీవితరాజశేఖర్, గజ్జల యోగానంద్

ముగిసిన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

- శ్రీరాజరాజేశ్వరీదేవిగా అలంకరణ

- భక్తులకు దర్శనం

శామీర్‌పేట, అక్టోబరు 4, ప్రభాతవార్త : తూంకుంటలోని శ్రీగాయిత్రీమాత ఆలయంలో శ్రీగాయిత్రీమాత దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ముగిశాయి. మంగళవారం తొమ్మిదవ రోజున అమ్మవారు శ్రీరాజరాజేశ్వరీదేవిగ అలంకరణ జరిగి భక్తులకు దర్శనం ఇచ్చారు. శామీర్‌పేట మండలంలోని తూంకుంట మున్సిపాల్టీ కేంద్రంలోని శ్రీగాయిత్రీమాత ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు గత తొమ్మిదిరోజుల నుంచి కొనసాగాయి. మంగళవారంతో శరన్నవరాత్రి ఉత్సవాలు ముగిశాయి. చివరి రోజున అమ్మవారిని భక్తులు భారీ సంఖ్యలోనే విచ్చేసి దర్శించుకున్నారు. నగరంలోని పలు ప్రాంతాల నుంచి శామీర్‌పేట ఉమ్మడి మండలంలోని వివిధ గ్రామాల నుంచి భక్తులు విచ్చేసి పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయంలో గత వారం రోజుల నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీనిలో నిర్వాహకులు, వేదపండితులు, భక్తులు పాల్గొన్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS

WANTED

★ WANTED Physical Science, Maths, Deeniyath, Lady Teachers for High and Primary School. Deserving Salary will be given. Contact: Anjuman High School (E/M), Musheerabad, Hyd. Ph: 9032643625, Email: atces1970@gmail.com
(Ro.No.2745335)

LOSS OF PASSPORT

★ I, B.PADMANABHAM S/o.RAMNARSAIAH, R/o. F.No.102, Sri Laxmi Balaji Residency,Peerzadiguda, Medchal-Malkajgiri Dt, T.S. While I am Relocating our House I lost my Passport Bearing No.A4289543. If anyone found plz cont: 8885809000.
(Ro.No.2745336)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవసలిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

IN THE COURT OF HON'BLE JUNIOR CIVIL JUDGE: R.R.DISTRICT. AT: HAYATHNAGAR
O.S.No. 617 OF 2022

BETWEEN:
1. **Gandamala Vijaya Kumari** W/o Late Gandamala Narasimha Rao, Aged about: 54 years; Occ: House wife,
2. **Gandamala Ravi Kumar** S/o Late Gandamala Narasimha Rao, Aged about: 35 years; Occ: Pvt. Employee,
3. **Gandamala Ranjeeth Kumar** S/o Late Gandamala Narasimha Rao, Aged about: 33 years; Occ: Pvt. Employee, All the Residential H.No.1-1-30/60/20/50, Vinayak Nagar, Saket Road, ECIL, Telangana-500 062.
4. **Gandamala Rajani** D/o Late Gandamala Narasimha Rao, Aged about: 36 years; Occ: Pvt. Employee, R/o. H.No. 2-3-512/134/1/B/1, Bapu Nagar, Amberpet, Hyderabad-500013.

...Petitioners
AND
All Concerned ...Defendants
DEFENDANT No.2

Please take Notice that the above O.S.No. 617 of 2022 is posted for your appearance in the above Suit on 19-10-2022. If you fail to attend before the Hon'ble Court in the above suit on 19-10-2022 at 10:30 A.M. the matter will be decided Exparte.
All that part and parcel of open land bearing Plot No.73 in Survey Nos: 8 & 9, admeasuring an area of 202 Sq. Yards, or 168.88 Sq.mtrs., Situated at Umarkhan Dahera Village and Koheda Gram Panchayath, Hayathnagar, Telangana State and bounded by: NORTH: Plot No.70, SOUTH: 30' Wide Road, EAST: Plot No.70, WEST: Plot No.74.

By order of the Hon'ble Junior Civil Judge at: Hayathnagar
J. STANLEY ADVOCATE B.Com, L.L.B
Flat No.101, S.S. Star Lite, H.No.384, Street No.8, East Marredpally, Secunderabad-26. Ph: 9849317641

IN THE COURT OF HON'BLE CHIEF JUDGE, CITY CIVIL COURT, AT : HYDERABAD
Tr. O.P.No. 66 OF 2021

Between:
Haneef Ali and Another ...Petitioners
AND
GHMC and Others ...Respondents

NOTICE

1. **Bharathamma** W/o M.Balaraj, aged about 50 years
2. **M.Narsing Rao** S/o M. Danaiah, aged about 44 years
3. **M.Ravindra** S/o M.Danaiah, aged about 44 years
4. **M.Shiva Kumar** S/o M. Danaiah, aged about 45 years

All are R/o 7-146, Gowlipura, Hyderabad.
Take Note that Tr. O.P.No.55 of 2021 is filed and the said is posted to 10.10.2022. You should be present in person or through Counsel in Court on 10.10.2022 at 10.30 A.M. failing which the matter will be decided ex-parte.
By Order of the Hon'ble Court
RAKESH SANGHI ADVOCATE

మహాత్మాగాంధీని కించపరచడం హేయమైన చర్య : ఎమ్మెల్సీ

గాంధీ విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న దయానంద్‌గుప్తా

గాంధీ విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న ఉప్పల శ్రీనివాస్‌గుప్త

ఎల్.బి.నగర్, అక్టోబర్ 4 ప్రభాతవార్త : శాంతియుత మార్గంలో భారతదేశానికి స్వాతంత్రం తీసుకు వచ్చిన మహాత్మాగాంధీని కించపరచడం హేయమైన చర్య అని ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్‌గుప్తా పేర్కొన్నారు. దేవీ నవరాత్రులు దేశంలోనే అద్భుతంగా సాగే కోల్‌కత్తాలోని రూభి క్రాసింగ్ వద్ద అఖిలభారత హిందూ మహాసభ ఏర్పాటు చేసిన దుర్గా మాత విగ్రహంలో మహిషాసుని స్థానంలో మహాత్ముడి ని పోలిన బొమ్మను ఏర్పాటు చేయడాన్ని నిరసిస్తూ కొత్తపేటలోని గాంధీ విగ్రహానికి ఆయన పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ అఖిల భారత హిందూ మహాసభను రద్దు చేయాలని, ఆ సంస్థ నిర్వాహకులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా నవరాత్రుల ముసుగులో మహాత్మాగాంధీకి పరాభవం జరిగిందని రాష్ట్ర పర్యటకఅభివృద్ధి సంస్థ చైర్మన్, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్‌గుప్త ఆవేదన వ్యక్తం చేశారు. మహిషాసురుని స్థానంలో మహాత్ముడి పోలిన బొమ్మను ఏర్పాటు చేయడాన్ని ఖండిస్తూ నాగోల్ చౌరస్తాలోని గాంధీ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఉప్పల మాట్లాడుతూ బిజెపి చేస్తున్న అరాచకాలను ఖండిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా గాంధీ విగ్రహాలకు పాలాభిషేకం చేయాలని పిలుపునిచ్చారు.

ముగిసిన సద్దుల బతుకమ్మ వేడుక

హయత్‌నగర్, అక్టోబరు 4 ప్రభాతవార్త : దేవినవరాత్రి ఉత్సవాలలో భాగంగా పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ పరిధిలో మహిళలు సోమవారం రాత్రి సద్దుల బతుకమ్మను ఘనంగా జరుపుకున్నారు. కాలనీలలో రంగురంగుల పూలతో పెద్దపెద్ద బతుకమ్మలను పేర్చి మహిళలు, యువతులు బతుకమ్మ పాటలు కోలాటంతో ఉత్సాహంగా నృత్యాలు చేశారు. పెద్దఅంబర్‌పేటలో కౌన్సిలర్ దండెం కృష్ణారెడ్డి, కుంట్లూర్‌లో చామ విజయశేఖర్‌రెడ్డి బతుకమ్మలను సందర్శించి ఆకర్షనీయంగా పేర్చిన బతుకమ్మలకు నగదు పురస్కారాలు, బహుమతులను అందించారు. అనంతరం పూజలు నిర్వహించి బతుకమ్మలను చెరువులు, కుంటలలో నిమజ్జనం చేశారు.

బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న మేయర్ పారిజాత

సరూర్‌నగర్, అక్టోబర్ 4 ప్రభాతవార్త: బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని బాలాపూర్ గ్రామంలో సద్దుల్ల బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి తన స్వగ్రామంలో బతుకమ్మ ఉత్సవాలు మహిళలతో కలిసి కనుల పండువగా జరిపారు. ఇందులో భాగంగా భారీ బతుకమ్మలను తయారు చేసి సాంప్రదాయ ఆట, పాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

బిజెపి అధికారంలోకి రావడం ఖాయం: కొత్తకాపు రవీందర్‌రెడ్డి

బండి సంజయ్‌తో మాట్లాడుతున్న రవీందర్‌రెడ్డి

సైదాబాద్, అక్టోబరు 4 ప్రభాతవార్త: మలక్‌పేట నియోజకవర్గ బిజెపి నాయకులు కొత్తకాపు రవీందర్‌రెడ్డి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ను మర్యాద పూర్వకంగా కలిసారు. పలువురు నాయకులు కార్యకర్తలతో కలిసి కరీంనగర్‌కు వెళ్లిన రవీందర్‌రెడ్డి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ను కలిసారు. ఈ సందర్భంగా రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తెలంగాణాలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో రాంరెడ్డి, నవీన్‌రెడ్డి, వినోద్, అరవింద్, నాగరాజు, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కెటిఆర్ చేతుల మీదుగా బడంగ్‌పేట్ కార్పొరేషన్‌కు అవార్డు

మేయర్, కమీషనర్‌లకు అవార్డు అందజేస్తున్న మంత్రి కెటిఆర్

సరూర్‌నగర్, అక్టోబర్ 4 ప్రభాతవార్త: స్వచ్ఛ సర్వేక్షణ్-2022 చెత్త రహిత మున్సిపాలిటీల విభాగంలో బడంగ్‌పేట్ కార్పొరేషన్ అవార్డు సాధించిన నేపథ్యంలో మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, కమీషనర్ కృష్ణమోహన్‌రెడ్డి లు పురపాలక శాఖ మంత్రి కెటిఆర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. తెలంగాణ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరైన మంత్రి కెటిఆర్ వారికి అవార్డును అందజేశారు.

ఆత్మగౌరవానికి ప్రతీక బతుకమ్మ

బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ శ్వేత

సైదాబాద్, అక్టోబరు 4 ప్రభాతవార్త: బతుకమ్మ పండుగ తెలంగాణా ఆడపడుచుల ఆత్మగౌరవానికి ప్రతీక అని ఐఎస్ సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి అన్నారు. వైశాలినగర్, బాలాజినగర్‌లలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రకృతిని ఆరాధిస్తూ జరుపుకునే బతుకమ్మ పండుగ మహిళల ఆత్మ గౌరవానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు.

వైభవంగా బతుకమ్మ సంబరాలు

బతుకమ్మ పూజలు చేస్తున్న కార్పొరేటర్ పద్మా భాస్కర్‌రెడ్డి

సరూర్‌నగర్, అక్టోబర్ 4 ప్రభాతవార్త: మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని చారిత్రక జిల్లెలగూడ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో బతుకమ్మ సంబరాలు వైభవంగా జరిగాయి. సద్దుల బతుకమ్మ సందర్భంగా గ్రామం, కాలనీలకు చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో బతుకమ్మలతో తరలివచ్చి బతుకమ్మ ఆట ఆడారు. దీంతో శ్రీవారి ఆలయ ప్రాంగణం కళకళలాడింది. ఈ సంబరాల్లో కార్పొరేటర్ పోరెడ్డి పద్మా భాస్కర్‌రెడ్డితో పాటు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా శరన్నవరాత్రి, సద్దుల బతుకమ్మ ఉత్సవాలు

బతుకమ్మ వేడుకలలో కార్పొరేటర్ లచ్చిరెడ్డి, మహిళలు

అమ్మవారిని దర్శించుకున్న ముద్దగౌని, చిత్రంలో శారదనగర్‌లో బతుకమ్మ వేడుకలలో పాల్గొన్న మహిళలు

వనస్థలిపురం, అక్టోబరు 4 ప్రభాతవార్త : అమ్మవారి శరన్నవరాత్రులను పురస్కరించుకుని వనస్థలిపురం డివిజన్ ప్రశాంత్‌నగర్ కాలనీలో కనకదుర్గా అమ్మవారిని ఎల్బీనగర్ తెరాస ఇంచార్జి ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ సంరెడ్డి భుజంగరెడ్డి, పిన్నింటి పద్మారెడ్డి, యుగంధర్‌రెడ్డి, లక్ష్మి నారాయణగౌడ్ ఆయన ఘనంగా సన్మానించారు.

శారదనగర్‌లో... హయత్‌నగర్ డివిజన్ శారదానగర్ కాలనీలోని పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయ ప్రాంగణంలో కళాభారతి సేవా సంస్థ ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అందంగా పేర్చిన బతుకమ్మలకు ప్రోత్సాహకంగా బి.లక్ష్మి, జె.పద్మ, కె.సరస్వతి లకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ కన్వీనర్ కొప్పోలు జగన్నాథరావు, కళాభారతి సేవా సంస్థ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ పరిధిలో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బేతి, భాస్కర్ తదితరులు

ఉప్పల్, అక్టోబరు 4 ప్రభాతవార్త : ఉప్పల్ సర్కిల్ పరిధిలోని ఉప్పల్, రామంతాపూర్, హబ్సిగూడ, చిలుకానగర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో కాలనీ కమ్యూనిటిహాల్స్, చౌరస్తాలవద్ద మహిళలు ఆనందోత్సవాల మధ్య పలు ప్రాంతాల్లో సద్దుల బతుకమ్మ సంబరాలు చేసుకున్నారు. ఉప్పల్ నల్ల చెరువు వద్ద టిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు వేముల సంతోష్‌రెడ్డి, అరటికాయల వంశీ ముదిరాజ్, జయం పొండేషన్ ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, సీనియర్ నేత అరటికాయల భాస్కర్, శాలినీ, కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, గరిక సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

భక్తి పారవశ్యంలో ముంచెత్తిన 'మాత కి చౌకి'

మాతకి చౌకిలో పాల్గొన్న దేవాలయ చైర్మన్ చీకోటి ప్రవీణ్

సైదాబాద్, అక్టోబరు 4 ప్రభాతవార్త: ఐఎస్ సదన్ డివిజన్ వినయ్‌నగర్ కాలనీలోని శ్రీ విజయ వినాయక దేవాలయ చైర్మన్ చీకోటి ప్రవీణ్ ఆధ్వర్యంలో 'మాత కి చౌకి' ని ఘనంగా నిర్వహించారు. మురారి దైమ భజన మండలిచే కొనసాగిన భజన కార్యక్రమం అందరిని భక్తి పారవశ్యంలో ముంచెత్తింది. పలువురు కార్పొరేటర్లతో పాటు నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి మాత కి చౌకిలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

ఉప్పల్ స్టేడియంలో రావణ దహనానికి సర్వం సిద్ధం..!

ఉప్పల్ మున్సిపల్ స్టేడియంలో రావణ దహనం ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎం.పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

ఉప్పల్, అక్టోబరు 4 ప్రభాతవార్త : ఉప్పల్ మున్సిపల్ స్టేడియంలో వైభవంగా నిర్వహించే దసరా ఉత్సవ వేడుకలకు సర్వంగా సుందరంగా ముస్తాబు చేస్తున్నారు. దసరా ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మందముల్ల పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ స్టేడియంలో జరిగే రావణ దహన కార్యక్రమానికి సిద్ధమైన బొమ్మలను ఉత్సవ సమితి నేతలతో కలిసి పరిశీలించారు. దసరా వేడుకలు వైభవంగా జరుగుతాయని, భారీఎత్తున బాణా సంచా కాల్చుతూ ఆనందోత్సవాల మధ్యసంబరాలు చేసుకుంటారని తెలిపారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు పాలపిట్ట దర్శనం ఉంటుందని తెలిపారు. ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి ముఖ్య సలహాదారుడు పాశికంటి నాగరాజు, మంద మురళీకృష్ణారెడ్డి, గొరిగె మహేష్ తదితరులు పాల్గొన్నారు.

చిలుకానగర్ డివిజన్‌లో సద్దుల బతుకమ్మ వేడుకలు

బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ గీత తదితరులు

ఉప్పల్, అక్టోబరు 4 ప్రభాతవార్త : చిలుకానగర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. డివిజన్ పరిధిలోని బ్యాంక్‌కాలనీ, శ్రీనగర్‌కాలనీ, కల్యాణపురి, చిలుకానగర్ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబరాల్లో కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ పాల్గొని మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బతుకమ్మ ఉత్సవాలకు ఇబ్బంది లేకుండా నీటి సంపులు ఏర్పాటు చేయించినట్లు తెలిపారు. మహిళలు ఆనందోత్సవాల మధ్య సంబరాలు చేసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కె.జగన్, మహమూద్, పుష్పరాజ్, శ్యామ్, బాలు, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

బస్టాండును ఆర్టీసీ అధికారులకు స్వాధీనపర్చిన మల్‌రెడ్డి సోదరులు

బస్టాండును ప్రారంభిస్తున్న మల్‌రెడ్డి రంగారెడ్డి, రాంరెడ్డి

హయత్‌నగర్, అక్టోబరు 4 ప్రభాతవార్త : హయత్‌నగర్‌నుంచి తొర్రూర్ వెళ్లే మార్గంలో సాయిబాబా ఆలయం ముందున్న బస్టాండ్‌ను మల్‌రెడ్డి సోదరులు పునర్నిర్మించి మంగళవారం ఆర్టీసీఅధికారులకు స్వాధీన పరిచారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎల్.బి.నగర్ నియోజకవర్గ ఇంఛార్జీ మల్‌రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ... తమ తండ్రి జ్ఞాపకార్థం తొర్రూర్ క్రాస్‌రోడ్డులో 2007లో బస్టాండును నిర్మించామని తెలిపారు. పలుకారణాలతో బస్టాండు ప్రజలకు అనుకూలంగా లేదని హయత్‌నగర్-1 డిపో మేనేజరు రఘు సమస్యను తమ దృష్టికి తీసుకువచ్చారని వారు వివరించారు. దీంతో బస్టాండులో వసతుల కల్పనకు తమ స్వంత డబ్బును ఖర్చుచేసి సదుపాయాలను కల్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ హయత్‌నగర్ డివిజన్ కమిటీ అధ్యక్షుడు గుర్రం శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్, నర్సింహ, అంజయ్య, గోపాల్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, శ్యామ్‌చరణ్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉత్తమ బతుకమ్మలకు బహుమతుల పంపిణి

మహిళలకు బహుమతులు అందజేస్తున్న మధుసూదన్‌రావు

సరూర్‌నగర్, అక్టోబర్ 4 ప్రభాతవార్త: మీర్‌పేట్ కార్పొరేషన్ జనప్రియా మహానగర్ సమీపంలోనున్న బాలాజీనగర్ కాలనీలో సోమవారం రాత్రి సద్దుల బతుకమ్మ వేడుకలు కనుల పండువగా జరిగాయి. కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కాలనీలోని ప్రధాన రోడ్డులో ఏర్పాటు చేసిన ఈ సంబరాల్లో పెద్దసంఖ్యలో మహిళలు బతుకమ్మలతో తరలివచ్చి ఉత్సాహంగా పాల్గొన్నారు. కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత టి.మధుసూదన్ రావు బతుకమ్మలకు సంబంధించి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను, బతుకమ్మలు తెచ్చిన మహిళలందరికీ ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వేముల నర్సింహ, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయఅవార్డు గ్రహీత లక్ష్మి, కాలనీ సంక్షేమ సంఘం నాయకులు ఎల్.రాజశేఖర్‌రెడ్డి, అరుణ్‌కుమార్, శ్రీనివాస్‌గౌడ్, మహేష్‌గౌడ్, యూత్ అసోసియేషన్ నాయకులు అనీష్, మనీష్, వంశీ, సాయి, మహిళలు నవీన, సునీత, కృష్ణవేణి పరమేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో కనక దుర్గ దేవాలయంలో లక్ష పుష్పార్చన

సరూర్‌నగర్, అక్టోబర్ 4 ప్రభాతవార్త: మీర్‌పేట్ కార్పొరేషన్ లోని బాలాజీనగర్ కాలనీలో శ్రీదేవి శరన్నవ రాత్రి మహోత్సవాల సందర్భంగా కనక దుర్గ అమ్మవారి ఆలయంలో లక్ష పుష్పార్చనను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేకపూజలు జరిపిన అనంతరం లక్ష పుష్పార్చన పూజలు నిర్వహించారు. పూజల అనంతరం భక్తులకు విశేష అన్నదానం జరిపారు. ఈ కార్యక్రమంలో బాలాపూర్ మండలవిద్యాధికారి కృష్ణ, బండ్లగూడ-1 డిప్యూటీ ఐఎఎస్ రామ్మోహన్, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు తిమ్మరాజు మధుసూదన్‌రావు, కార్యవర్గ సభ్యులు, పెద్ద సంఖ్యలో కాలనీవాసులు, మహిళలు పాల్గొన్నారు.

సద్దుల బతుకమ్మ సందర్భంగా మహిళలకు బహుమతులు అందజేత

బహుమతిని అందిస్తున్న వెంకన్నగౌడ్, ఉపేందర్‌లు

నేరెడ్‌మెట్ అక్టోబర్ 4 ప్రభాతవార్త: వినాయక్‌నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ సాయి నగర్‌లో సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శుల ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. అనంతరం తెలంగాణ సాంస్కృతి, సంప్రదాయాలకు నిలువుటద్దంగా బతుకమ్మలను పేర్చిన 10 మంది మహిళలకు ఓంకార్ జ్యూవెల్లర్స్ నిర్వాహకులు కంసనాబాద్ వెంకటేష్‌చారి అందించిన వెండి నాణాలను అధ్యక్ష, కార్యదర్శులు, సలహాదారులు, మహిళలకు ప్రధానం చేసారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు వెంకన్నగౌడ్, ఉపేందర్, గ్యారల రమేష్, వెంకటేష్‌చారి, రొయ్యల క్రిష్ణ, సింగం వెంకటేష్, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

ప్రశ్నిస్తారనే ఉద్దేశంతో నిరాదరణమైన ఆరోపణలు : కార్పొరేటర్ బద్దం

సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి

ఎల్.బి.నగర్, అక్టోబర్ 4 ప్రభాతవార్త : పార్టీని, వ్యక్తులను బలహీనం చేయాలని కొన్ని శక్తులు నిరాదరణమైన ఆరోపణలతో ఇబ్బందులకు గురి చేసిన డివిజన్ ప్రజల అండదండలు మాకే ఉన్నాయని గడ్డిఅన్నారం డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. డివిజన్ వార్డు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కౌన్సిల్ సమావేశాల్లో స్థానిక కార్పొరేటర్‌లేని సమయంలో డివిజన్లో జరిగే డ్రైనేజీ, అభివృద్ధి పనులు ప్రశ్నిస్తారనే ఉద్దేశంతో పనులలో అస్తవ్యస్తమైన విధానాలతో అసంపూర్తిగా చేపట్టారని ఆరోపించారు. ఈ విషయంలో ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని పోరాటం చేస్తామన్నారు. డివిజన్‌లో సుమారు 1500మంది లబ్ధిదారులు ఉన్నారని, మరో 40శాతం మహిళలకు బతుకమ్మ చీరలు ఎందుకు పంపిణీ చేయలేదని ప్రశ్నించారు. చీరల పంపిణీ విషయములో ప్రభుత్వం నిధుల దుర్వినియోగానికి పాల్పడిందని ఆరోపించారు. ఈ సమావేశంలో డివిజన్ ప్రధానకార్యదర్శి ఏనుగు శ్రీధర్‌రెడ్డి, శ్రవణ్‌గౌడ్, రాజేశ్వరి, దేవి, చిలుకూరు రామ్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, ఓంకార్, నగేష్ పాల్గొన్నారు.

సాంప్రదాయాలకు ప్రతిరూపం సద్దుల బతుకమ్మ

ఉత్సవాలను నిర్వహిస్తున్న సంజీవరెడ్డి, సుధాకర్, మహిళలు

ఉత్సవాల్లో పాల్గొన్న సునరితారెడ్డి తదితరులు

అన్నదానం చేస్తున్న మాజీ కార్పొరేటర్ చెకొలేకార్

హరిహరక్షేత్రంలో బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న మహిళలు

పూజలు నిర్వహిస్తున్న సత్యనారాయణ, రామకృష్ణనంద్

అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న అమరవాది తదితరులు

మలక్‌పేట, అక్టోబరు 4 ప్రభాతవార్త : సాంప్రదాయాలకు ప్రతిరూపం సద్దుల బతుకమ్మ అని గ్రీన్ హిల్స్ కాలనీ అసోసియేషన్ ఛైర్మన్ పైళ్ల సంజీవరెడ్డి, అధ్యక్షుడు వజ్రాల సంజీవ రెడ్డి, హరినాథ్, నాచం సుధాకర్‌లు పేర్కొన్నారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహిళలతో సద్దుల బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో సభ్యులు పవన్, వివేక్‌రెడ్డి, మహేందర్, పులిజరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

న్యూ ఈస్ట్ ప్రశాంత్‌నగర్‌లో... మూసారాంబాగ్ న్యూ ఈస్ట్‌నగర్ సంక్షేమ సంఘం ఆధ్యక్షుడు ఎస్.గోపాల్, బట్టు దాసురావుఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి డివిజన్ మాజీ కార్పొరేటర్ తీగల సునరితారెడ్డి విచ్చేసి బతుకమ్మలో పాలు పంచుకున్నారు.

అస్మాన్‌ఘడ్‌లో... అస్మాన్ విద్యుత్ కార్యాలయంలో దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించి ఆయుధ పూజలు చేసారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ 1104 యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కందుకూరు రామకృష్ణనంద్ ఎఇలు సత్యనారాయణ, వేణుగోపాల్, జహంగీర్, రాము, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

చెకొలేకార్ ఆధ్వర్యంలో.. సలీంనగర్‌లో టిపిసిసి అధికా ప్రతినిధి చెకొలేకార్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో యాదిలాల్, కృష్ణ, మహేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

హరిహర క్షేత్రంలో... మలక్‌పేట హరిహర క్షేత్రంలో సద్దుల బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఛైర్మన్ సూగూరు రమేష్ ఇఓ రంగాచారి, అర్చకులు శ్రీనివాసాచార్యులు, సభ్యులు శ్రీహరి, రేణు అగర్వాల్, మల్లికార్జున్, చంద్రశేఖరశర్మ, సత్యేందర్ పాల్గొన్నారు.

రైస్ మిల్లర్స్ అసోసియేషన్‌లో... మూసారాంబాగ్‌లోని హైదరాబాద్ రంగారెడ్డి రైస్ మిల్లర్స్ అసోసియేషన్‌లో అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. గౌరవాధ్యక్షుడు అమరవాది లక్ష్మినారాయణ, అధ్యక్షుడు పొద్దుటూరి రవీందర్ తదితరులు పూజలు నిర్వహించారు.

నేడు నేరెడ్‌మెట్ డైట్ కళాశాలలో 45వ రావణ మేళా



నేరెడ్‌మెట్ అక్టోబర్ 4 ప్రభాతవార్త: దసరా పండుగను పురస్కరించుకొని ప్రతి సంవత్సరం నిర్వహించే రావణ మేళా కార్యక్రమం ఈ సంవత్సరం కూడా ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నట్లు కళాభారతి కల్చరల్ అసోసియేషన్ సభ్యులు పేర్కొన్నారు. నేడు దసరా పండుగ సందర్భంగా గత 45 సంవత్సరాల నుండి కళాభారతి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రావణ మేళ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఓల్డ్ నేరెడ్‌మెట్‌లోని ప్రభుత్వ డైట్ కళాశాలలో ఈ రావణ దహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని ప్రజలు ఈ రావణ దహన మేళను చూడడానికి ఎంతో ఇష్టపడతారు. దీనిని ప్రతి సంవత్సరం కొనసాగించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు శివకుమార్, లక్ష్మిపతి, సంతోష్, రాజు, శ్రీనాథ్, సురేష్, ఉమేష్, సమలరాజు, సుశీల్ తదితరులు పాల్గొనడం జరుగుతుందన్నారు.